విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర-చిట్రగుంట: జగనన్న ఆరోగ్యసురక్ష పథకం ద్వారా నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందని గ్రామంలోని ప్రతిగృహాన్ని సందర్శించి వారికిఉన్న ఆరోగ్య పరమైనసమస్యలను గుర్తించి ఏదురకాలైనవైద్యసేవలను రూపాయి ఖర్చులేకుండాప్రజలకుఉచితంగాసేవలందించినఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నిదని విశ్వనాథరావుపేటమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గందూరిమంజులఅన్నారుశుక్రవారం విశ్వ నాథరావు పేట సచివాలయం పరిధిలో ఎంపీడీవో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసిఆమెప్రారంభించారు అనంతరంమహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణఅధికారికోటేశ్వరి ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన ఫుడ్ కౌంటర్ నుసందర్శించి లబ్ధిదారులకు పౌష్టికా హారంపంపిణీ చేశారు పైకార్యక్రమంలో పంచాయితీపాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా వైకాపా నాయకుడు గందూరి శ్రీనివాసులు కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు సచివాలయసిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశకార్యకర్తలు మహిళాసంరక్షణకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

ఆదరణ కేంద్రానికి నిత్యావసర వస్తువుల వితరణ

విశాలాంధ్ర-చిట్రగుంట:బోగోలుమండలంనాగులవరానికిచెందిన కాండ్రగంగినాయుడుకుమారుడు కాండ్రసతీష్ నాయుడుశుక్రవారం ఎయిడ్స్ఆదరణకేంద్రానికి15వేల రూపాయలవిలువచేసేనిత్యావసర వస్తువులు వితరణగా ఇచ్చాడు. గత రెండున్నరసంవత్సరకాలంగా ఇచ్చినహామీప్రకారంక్రమం తప్పకుండానిత్యావసరసరుకులు అంద జేస్తున్నాడు. ఈసందర్భంగా ఆదరణకేంద్రండైరెక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూసతీష్ నాయుడుఅందిస్తున్నసహాయం ప్రశంసనీయ మని ప్రతినెలా 1వ తేది తాము అడుగకుండా నేసహాయం చేయడంతోపాటు మంచినీటికోసం బోరు, అనారోగ్యంతోఉన్నవారికి మందులుకూడఅందించారని ఆదరణకేంద్రంతరపునవారికిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పైకార్య క్రమంలోసతీష్ నాయుడు యవనేస్తంసభ్యులుపీట్ల ప్రత్యూష్,రమేష్, రవి, ఆదరణకేంద్ర డైరక్టర్ కట్టిపల్లిసింహాద్రిరావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు నగర వైసీపీ అభ్యర్థిగా అనిల్ :విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ పేరును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి అధికారికంగా ప్రకటించారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ కన్వర్షన్ సెంటర్లో నెల్లూరు సిటీకి సంబంధించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నుంచి అనిల్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనిల్ పేరును ప్రకటించగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేశారు.

చంద్రబాబు నిర్దోషిగా బయటకొస్తారు

శివాలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలసూచనల మేరకు.జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజి అధ్వర్యంలో... నెల్లూరు నగరం నవాబుపేటలోని శివాలయంలో టీడీపీ నేతలు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కువ్వారపు బాలాజీ మీడియాతో మాట్లాడారు. మా నాయకుడు చంద్రబాబుఏతప్పుచేయలేదని.ప్రజలందరికి తెలుసుననికేవలం వైసీపీ కక్షతోనే అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. ప్రజానాయకుడు త్వరగా బయటకు వస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు, పాకాల పెంచలయ్య,కువ్వారపు నాగేశ్వరరావు, సురేష్, శ్రీధర్, శ్రీహరి, సుబ్రమణ్యం, ముజాహిద్, కర్ణ, సన్నీ, నాగూర్, తిరుపతినాయుడు, మాధవరావు,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కోవూరు నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

గుడిపల్లి కాలువను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:కొవ్వూరు యోజకవర్గం అభివృద్ధి శూన్యమని జనసేన నాయకులు గురుకుల కిషోర్ అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలో ఉన్న గుడిపల్లి కాలువలను జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు శాసన సభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రతి పక్షాలను విమర్శించడమే తప్ప నియోజకవర్గ అభివృద్ధికి దోహద పడటం లేదని తెలిపారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఏ సమస్య అడిగిన నిమ్మక నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తప్ప అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్నారు 2021లో గుడిపల్లి కాలువ అప్పటి జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఉన్నప్పుడు కోటి రూపాయలు ఏమో నిధులనుంచి గుడుపల్లి కాలువ పనులు చేపడతామని చెప్పే ఇప్పటివరకు పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్నా ఎందుకు పట్టించుకోవటం లేదు

నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాజమండ్రి జైల్లో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షీణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో కుట్ర దాగి ఉందని, చంద్రబాబుకు ఏదైనా జరిగితే రాష్ట్రం రావణ కాష్టంగా మారుతుందని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు టిడిపి కార్యకర్తలు ఎంతో ఓపిగ్గా చూశారని, ప్రభుత్వ కుట్రలను ఇక సహించే స్థితిలో లేరన్నారు. చంద్రబాబు ఎ తప్పు చేయలేదని, ఆధారాలు లేని కేసులో 33 రోజులుగా జైల్లో ఉండటం ఆవేదన కలిగిస్తుందన్నారు.ప్రభుత్వం చేస్తున్న కుట్ర త్వరలోనే బయటపడుతుందని, ఇందుకు బాధ్యులైన అధికారులందరూ తగిన శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.

అదనపు ఛార్జీల భారం దుర్మార్గపు చర్య :అరిగెల నాగేంద్ర సాయి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సిపిఐ నగర సమితి ఆధ్వర్యములో పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని శుక్రవారం సాయంత్రం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి వి.ఆర్సీ సెంటర్ అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యుత్చార్జీలపై ప్రభుత్వ ఆలంబిస్తున్నవిధానాలపై నినాదాలిస్తూ ,కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి మాట్లాడుతూ వామపక్షాలఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీ నుండి 16వ తేదీ వరకు కరెంటు ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ ఆందోళనకార్యక్రమాలకుపిలుపు నిచ్చా మన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ సీనియర్ నాయకులు విరామరాజు ఏఐటియుసిజిల్లా గౌరవాధ్యక్షులు కె.ఆం జనేయులు జిల్లా అధ్యక్షులు పి.జిలానీఖాన్,సిపిఐనగరనాయకులు వాటంబేటి నాగేంద్ర బాబుషేక్.ముక్తియార్,కె.సతీష్,సి. హెచ్.సుబ్బరాయుడు,కె.స్టాలిన్,పి.చంద్ర,టి.సుబ్రమణ్యం,సి. హెచ్.లక్ష్మయ్య,వెంక టరెడ్డి,సూర్యనారాయణ, చాన్ సాహెబ్, బందిలి ప్రభాకర్, రవి ,వెంకటేశ్వర్లు , చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో జగన్ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే చంద్రబాబు నాయుడి అరెస్టు : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జనం మధ్యకు స్వేచ్ఛగా వచ్చే దమ్ము, ధైర్యం లేని జగన్ రెడ్డి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు...వచ్చే ఎన్నికల్లో 35 సీట్లు కూడా రావని పీకే టీం తేల్చేయడంతో ఫ్రస్టేషన్‌లో నోట కొచ్చినట్టు మాట్లాడుతున్నాడు అనినెల్లూరులో మీడియా తో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పుట్టింది. పెరిగింది చిత్తూరు జిల్లాలో నినారావారిపల్లిలోనే...ఆయన ఇల్లు ఈ రోజుకీ అక్కడే ఉందివందలాది రూములుండే రాజప్రసాదాల్లో నివసించే జగన్ రెడ్డికి అలాంటి ఇళ్ల ఎక్కడ కనపడతాయి ఉమ్మడి రాష్ట్రంలోనూ రాజధాని హైదరాబాద్ లోనూ చంద్రబాబు నాయుడికి ఇల్లు ఉంది. అమరావతిలో బాడుగ ఇల్లు అయినప్పటికీ దీర్ఘకాలంగా అక్కడే ఉన్నారు జగన్ రెడ్డి మాత్రం 2012లో పార్టీ పెట్టి 2019లో సీఎం అయ్యేంత వరకు విజయవాడలో ఇల్లు ఏర్పరచుకోలేదు.సీఎం అయ్యాకే తాడేపల్లిలో ప్యాలెస్నిర్మించు కున్నాడు. ఈ రాష్ట్రానికి ఎందరో ముఖ్యమంత్రులుగా వ్యవహరించారు. జగన్ రెడ్డిలా ఎవరికీ రాజప్రసాదాలు లేవు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కర్ణాటకలోకి యల్లహంకలో 30 ఎకరాల విస్తీర్ణంలో, అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3 లక్షల చదరపు అడుగుల రాజభవనం కట్టించుకున్నాడు హైదారబాదులో లోటస్ పాండ్, తాడేపల్లిలో ప్యాలెస్, పులివెందులలో రాజప్రసాదం, ఇడుపులపాయలో ఎస్టేట్లు, ఇప్పుడు మళ్లీ విశాఖలో రాజప్రసాదాలు జగన్ రెడ్డి మాదిరిగా రాజప్రసాదాల్లో గడ పడం అందరికీ సాధ్యం కాదు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉంటారు. జగన్ రెడ్డి మాదిరిగా పరదాల చాటు, పోలీసుల వెనుకఉండరు. సీఎంఅయినాక ఏనాడైనా ప్రజల మధ్యలోకి వచ్చారా. ఈ రోజుకైనా బుల్లెట్ ప్రూఫ్ వాహనం దిగి జనం మధ్యలోకి వచ్చే దమ్ము జగన్ రెడ్డికి ఉందా2019కి ముందు మమ్మల్ని తిట్టేందుకు ప్రజల మధ్యలోకి వచ్చిన జగన్ రెడ్డి ఇప్పుడెందుకు వణికిపోతున్నాడు ఈ రోజు బయటకు రావాలంటే 2వేలమంది పోలీసులు చుట్టూ ఉండాలి, నాలుగు కిలోమీటర్ల మేర చెట్లు నరికేయాలి, పరదాలు కట్టాలి, ట్రాఫిక్ ఆపివేయాలి, జనం రోడ్లపై ఉండకూడదు. ప్రజల చేత ఎన్నుకోబడి తిరిగి జనం మధ్యలోకి రావాలంటే బయపడుతున్నందుకు సిగ్గుపడాలి, చంద్రబాబు నాయుడు అధికారం ఉన్నా, లేకపోయినా ఎప్పుడూ ప్రజల మధ్యే, ప్రజలే కోసమే ఉంటారు.పవన్ కళ్యాణ్ తన వ్యక్తిగత జీవిత విషయంలో చట్ట ప్రకారం నడుచుకున్నారు. జగన్ ప్యాకేజీల బందారాన్ని సీబీఐ సాక్ష్యాధారాలతో సహాబయటపెట్టింది.. అలాంటి జగన్ రెడ్డి ప్యాకేజీ అంటూ పవన్ కళ్యాణ్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. జగనన్న కాలనీల పేరుతో నిర్మిస్తున్న ఇళ్లలో ఒక్కో ఇంటికి కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ రూ, 30 వేలు కూడా కేంద్రం నిధులేఇక జగన్ రెడ్డి ఇచ్చేదేంటిఒక్కో ఇంటికి రూ.1.75 లక్షలు ఇస్తున్నానని సామర్లకోట సభలో జగన్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పాడు జగన్ రెడ్డి ప్యాలెస్ లోని ఒక్క బాత్ రూమ్ విలువతో పేదలకు 2 వేల ఇళ్ల వరకు కట్టించవచ్చు కాలం మారే కొద్ది పేదలకు వసతులు కల్పించాల్సింది పోయి తగ్గిం చేయడం బాధాకరం మాట్లాడితే నా ఎస్సీలు, నా బీసీలు, నా పేదలు అంటూ ఓ వైపు కల్లిబొల్లి మాటలు చెబుతూ మరోవైపు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఎత్తేశాడు. బీసీ కార్పొరేషన్ నిధులను ఆపేసి ఉపాధి లేకుండాచేశాడన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో మా నాయకుడి వెంట్రుక పీకలేకపోయారు రూ.3 వేల కోట్ల స్కామ్ అని చివరకు 371 కోట్లకు దిగారు. చంద్ర బాబు నాయుడికి అంతర్జాతీయ స్థాయిలో సంఘీభావం లభిస్తోంది. ఆయన స్థాయి అది బీజేపీనే చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయిం చిందని జగన్ రెడ్డి చెబుతాడు..సజ్జలేమో రాష్ట్రంలో బీజేపీ, టీడీపీలను పురంధేశ్వరి నడిపిస్తున్నారని అంటారు..అసలేం మాట్లాడుతున్నారో మీ ఇద్దరికైనా అర్థమవుతోందారాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను తెలుసుకున్న కేంద్ర మంత్రి అమిత్ షా నిన్న లోకేష్ బాబును పిలిపిం చుకుని అన్ని వివరాలు తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో 35 మంది వైసీపీ అభ్యర్థులు కూడా గెలవరని పీకే టీం ఎప్పుడో తేల్చేసింది. అందుకే అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేసిఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నాడన్నారు. ఇందిరాగాంధీ ప్రతిపక్ష నాయకులందరినీ జైళ్లలోపెట్టి ఘోరపరాజయం పాలైంది. రేపు జగన్ రెడ్డికి అదే గతి పట్టబోతోంది అని సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు.

కప్పిర శ్రీనివాసులుకు ప్రాణహాని - రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టిడిపి నేతలపైదాడులు చేయటం పీడీ యాక్ట్‌లు పెట్టడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతుంది రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి, శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు ఆరోపించారు నెల్లూరులో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ నేత కప్పిర శ్రీనివాసులుకి ప్రాణహాని, అక్రమ కేసులు హాని ఉందన్నారు. వారి ఇంటి ముందు అజ్ఞాత వ్యక్తులు తిరుగు తున్నారన్నారు. ఆ వ్యక్తులు చుట్టపక్కల ఇళ్ళకివెళ్లి వాళ్ళు గంజాయి అమ్ముతున్నారని రెచ్చకొడుతున్నారు. కప్పిర శ్రీనివాసులు 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు స్థానికంగా ప్రజల దీవెనలు ఉన్న వ్యక్తి పోలీ సులు ఈ విషయంపై విచారణ జరపాలి. మీకు సీసీ వీడియో కూడా ఇస్తాం గతంలో ఆనం వెంకటరమణ రెడ్డి కూడా ఇదే అనుమానం వ్యక్తం చేస్తే పట్టించుకోలేదు కొద్దిరోజుల్లో ఆయనపై దాడికి ప్రయత్నం జరిగింది. క్షణంలో తప్పించుకున్నారు. టీడీపీ నేతలపై పిడి యాక్ట్ లు పెట్టె ప్రయత్నం చేస్తున్నారు మొన్న గుంటూరులో, నిన్న నెల్లూరులో సమీపై పిడి యాక్ట్ పెట్టారు ఇలాంటి చెడు సంప్రదాయాలు మంచిది కాదు. త్వరలో టీడీపీ అధికారంలోకి వస్తుందని గుర్తు పెట్టుకోండి కప్పిర శ్రీనివాసులకి హాని ఉందని నారా లోకేష్ కి తెలియపరిచాం అని శ్రీధర్ రెడ్డి అన్నారు జిల్లా టీడీపీ నేతలంతా కప్పిర శ్రీనివాసులు కుటుంబానికి అండగా ఉంటాం. అధికార పార్టీ నేతలు చెప్పారని అక్రమ కేసులు పెడితే పోలీసులు ప్రతిఫలం అనుభవించవలసి వస్తుంది పోలీసులారామీ భవిష్యతునిఅధికార పార్టీ నేతల కాళ్ళ వద్ద పెట్టొద్దు కప్పిర పై అక్రమ కేసులు పెడితే న్యాయపోరాటం చేస్తాం.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూవైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అటుంచి టీడీపీలో బలవంతులైన కార్యకర్తలని కేసుల్లో ఇరికిస్తున్నారు దాడులు చేసి, ఇబ్బందులు పెట్టి, పీడీ యాక్ట్ లు పెడుతున్నారు బిసి జిల్లా అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు ఇంటి చుట్టూ రెక్కీ జరుగుతోంది వాళ్ళు పోలీసులా, రౌడీలా, వైసీపీ గూండాలా అర్థం కావడం లేదుఎస్పీకి తెలిసి జరుగుతుందా? లేదా? కప్పిర పై ఎమ్మెల్యే అనిల్ ప్రోద్భలంతో పోలీసులు పీడీ యాక్ట్ పెట్టె ప్రయత్నం చేస్తున్నారుఅలానే కప్పిర శ్రీనివాసులుని అంతమొందిచే ప్రయత్నం చేస్తున్న మా కార్యకర్తలకు ఏ చిన్న ప్రమాదం జరిగినా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

గతంలో శంకుస్థాపనల ఆర్భాటం...నేడు ప్రారంభోత్సవాల సంబరం: మంత్రి డాక్టర్ కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మట్టి రోడ్డు లేకుండా ప్రతి వీధిలోనూ సిమెంట్ రోడ్లు గత ప్రభుత్వ హయాంలో ప్రచార ఆర్భా టంతో శంకుస్థాపనలు చేసి పనులు విస్మరించారని, తమ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి గ్రామంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి, సీసీ రోడ్లు, డ్రైన్లు, ఇరిగేషన్ కాలువల రక్షణ గోడల నిర్మాణం మొదలైన 1.43 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని, మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లు వేసామని, సైడ్ కాలువలు, ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. వరకవిపూడి గ్రామంలో ఇప్పటి వరకు 11.36 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారుగడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చినట్లు చెప్పారు. గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి ఎవ్వరూ ఎక్కడికి తిరగకుండా నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 2750 అత్యధిక పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనని, మన దరిదాపుల్లో ఏ రాష్ట్రాలు కూడా లేవన్నారు. జనవరి నుంచి 3000 రూపాయలు పింఛన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలకు సంబంధించి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నట్లు చెప్పారుమీ కుటుంబాలకు మంచి జరిగి ఉంటే మీ బిడ్డను ఆశీర్వదించండి అని ధైర్యంగా అడిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. సుదీర్ఘకాలంగా, అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని, ఇందులో భాగంగా అసైన్మెంట్, చుక్కల భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించామన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్న రైతుకు, ఇంటి స్థలం ఉన్న వారికి కూడా పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసాధారణ నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టారని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, తాసిల్దార్ లావణ్య, ఎంపీపీ ఉప్పల స్వర్ణ లత, జడ్పిటిసి శేషమ్మ, గ్రామ సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, స్థానిక నాయకులు చిట్టమూరు సుధీర్ రెడ్డి, శంకరయ్య గౌడ్, శ్రీనివాసులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

ముత్తుకూరు-విశాలాంధ్ర : బాలికపై ఉపాధ్యాయుడులైంగిక వేధింపులకు గురిచేసిన సంఘటన మండలంలోని పిడత పోలూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. బాధిత బాలిక తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలంటూ ఆందోళనకు దిగిన సంఘటన శుక్రవారం పాఠశాల ఎదుట జరిగింది. బాధిత బాలిక తల్లిదండ్రుల కథనం మేరకు పెడతా పోలూరు ప్రాథమి కోన్నత పాఠశాలలో పనిచేస్తున్న కరుణాకర్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ ఉపాధ్యాయుడిది కూడా అదే గ్రామం, అలాగే అదే గ్రామంలో పాస్టర్ గా పనిచేస్తున్నాడు. అయితే గత నాలుగేళ్లుగా స్వగ్రామం లోని పాఠశాలలోనే ఆయన విధులు నిర్వహిస్తున్నాడు. గత వారం రోజుల నుండి అదే గ్రామం, దళితవాడకు చెందిన ఆవలిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. వారం రోజుల నుండి ఆ ఉపాధ్యాయుడు ఆ బాలికను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆ బాలిక తల్లిదండ్రులు తెలిపారు. గురువారం ఆ బాలిక బాత్రూంలోకి వెళ్ళగా తాను కూడా బాత్రూంలోకి వెళ్లి అమ్మాయి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆ విషయం బాలిక తమకు తెలియజేసిందని తల్లిదం డ్రులు తెలిపారు. దీంతో తాము ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవా లంటూ పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఆందోళనతో అక్కడికి చేరుకున్నాయి ఎంఈఓ 2 హేమ సుందర్ బాలిక తల్లిదండ్రులతో బంధువులతో చర్చలు జరిపారు. ఉపాధ్యా యుడు పాఠశాలకు రాలేదని అయితే బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేసా నని చెప్పడంతో బాలిక బంధువులు కీచక ఉపాధ్యాయుడిని ఇక్కడికే తీసుకొని రావాలని అప్పటివరకు ఇక్కడే బయట ఇస్తామని ఆందో ళనకు దిగారు. అలాగే సంఘటనా స్థలానికి ముత్తుకూరు ఎస్సై శివ కృష్ణారెడ్డి చేరుకుని బాలిక తల్లిదండ్రులతో చర్చలు జరిపారు. ఉపాధ్యా యుడిని స్టేషన్కు తీసుకుని వస్తానని, మీరు కూడా స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే అతనిపై చర్యలు తీసుకొని , నీకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కూడా ఇతర బాలికల పట్ల కూడా ఆ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పాఠశాల బాలికలు ఎంఈఓకు, ఎస్సైకు వివరించారు. దీంతో ఆయన పట్ల తప్పక చర్యలు తీసుకుంటామని నచ్చ చెప్పడంతో వారు ఆందోళన విరమించి స్టేషన్కు వెళ్లారు. ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్ళాడు.ఈ మేరకు లీవ్‌లో ఉన్నా దని ఎంఈఓ చెప్పడంతో బాలిక బంధువులు ఆగ్రహానికి లోనయ్యారు.

సీబీఎస్ఈ క్లస్టర్ 7 అండర్ -19 ఫుట్ బాల్ టోర్నమెంట్ - అదాని వరల్డ్ స్కూల్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:అదాని వరల్డ్ స్కూల్ సీబీఎస్ఈ. క్లస్టర్ -7 క్రీడలకు అతిథ్యం ఇస్తుందని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ సిరియాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సెకండరీ ఎడ్యుకేషన్ సీబీఎస్ఈ క్లస్టర్ లేదా జోనల్ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. క్రీడా వేదికగా కృష్ణపట్నం అదాని వరల్డ్ స్కూల్‌లో, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ క్లస్టర్ గేమ్‌ల జాబితా ప్రకారం 2023 అక్టోబర్16వ తేది నుంచి 19 వతేది వరకు ఈ సంవత్సరం క్లస్టర్ -7 అండర్ -19 ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామన్నారు. ఇందులో 65నుంచి 70 పాఠశాల నుంచి 1000 నుంచి 1200 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఉపాధ్యాయులు, పాల్గొంటారన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష"ను సద్వినియోగం చేసుకోండి - కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా రూపొందించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని, వైద్య సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక కోదూరుపాడు, ఎన్టీఆర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న "జగనన్న ఆరోగ్య సురక్ష" శిబిరాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవలను కమిషనర్ పర్యవేక్షించారు. నగర వ్యాప్తంగా అన్ని సచి వాలయాల పరిధిలో కార్యదర్శులు, వలంటీర్ల సారధ్యంలో ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను తెలుసుకుని, వైద్య సేవలు అవసరమైన వారికి టోకన్లు అందించామని కమిషనర్ తెలిపారు. వైద్య శిబిరాల్లో పరీక్షలు, వైద్య సేవలు, ఉచితంగా మందులు అందజేస్తు న్నామని కమిషనర్ వివరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జ్ లు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు దసరా సంబరాలు

విశాలాంధ్ర-నెల్లూరు : దగదర్తి మండలం లోని నారాయణ పురం (దక్షిణ మిట్ట) పాఠశాలలో శుక్రవారం ముందస్తు దసరా సంబరాలు జరిగాయి. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు - జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య మాట్లాడుతూ భారతదేశం లోని ప్రజలు ఆనంద భరితంగా జరుపుకునే సంబరాలలో దసరా ప్రధానపాత్ర పోషిస్తుంది. ఈసందర్భంగా విద్యార్థులు విచిత్ర వేష ధారణలో చురుగ్గా పాల్గొనడం ఎంతో ఆనందమన్నారు. అనంతరం చిత్రాలేఖనం పోటీలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పన మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి. ఈవిజయ దశమినే దసరా అంటారు. ఇటువంటి సంబరాలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదని వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్ పి.రాజేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు చార్జీలు పెంచి ప్రజల పై అదనపు భారం

సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోని 48వ డివిజన్ కుక్కలగుంట, మహాలక్ష్మి గుడి వద్ద వామపక్ష నాయకులు కరపత్రాలు పెంచిన విద్యుత్ చార్జీల పై వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి16 తేదీ వరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రాంతంలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు వివరించే వివరించడం తద్వారా ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని పిలుపు ఇవ్వడం జరుగు తుందని సిరాజ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికలు అయిన తర్వాత అధికార దాహంతో ఇచ్చిన హామీలు మర్చిపోవడం సిగ్గుచేటు ఉచిత కరెంటు ఇస్తానని నమ్మబలికి ఇవాళ స్మార్ట్ కరెంట్ మీటర్ల పేరుతో సర్వీస్ ఛార్జీలు సర్చార్జీలు విధి స్తూ ప్రజలపై భారాన్ని మోపుతున్నారనివిమర్శించారు. ఈరోజు సామాన్య మానవుడు తన ఇంటికి అయిన కరెంటు చార్జీలకు అద నంగా మొత్తాన్ని కట్టలేకచాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఈ స్మార్ట్ మీటర్ల తయారీ బాధ్యత ఆదానికి అప్పగించి ప్రజల సొమ్ము దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు బిజెపి తానా అంటే తందానా అనే జగన్మోహన్ రెడ్డికి తను చేసే తప్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని, పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అలా కానీ పక్షంలో చార్జీలు తగ్గేవరకు పోరాటాల ద్వారా జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు యానాదయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సునీల్, సిపిఐ నగర నాయకులు వాహనాల మధు, అజీజ్ అహ్మద్, గోపాల్, గౌస్, జలీల్, ముత్యాలు, రియాజ్, జమీర్, అబ్ద తదితరులు పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలో ధర్మాదాయ శాఖ సలహాదారు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీ మల్లి కార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ శర్మ, నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు మువ్వా ప్రసాద్ శుక్రవారం ఉదయం శ్రీ స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, నెల్లూరు జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి జె. శ్రీనివాసరావు,దేవస్థాన కార్యనిర్వ హణాధికారి విరుపావర్ఝుల గిరికృష్ణ అతిథులను ఆలయ మర్యా దలతో స్వాగతించి శ్రీస్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపిం చారు. శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి, శ్రీస్వామి అమ్మవార్ల ప్రసా దాలు, అమ్మవారి చిత్రపటం అందచేశారు. ఆలయ అర్చకులు వేదా శీర్వచనం అందజేశారు. తదుపరి ఆలయంలో జరుగు అభివృద్ధి కార్యక్రమాలు,అర్చకులు సమస్యలను గురించి అడిగి తెలుసు కున్నా రు. నూతన అన్నప్రసాద భవనం, అన్నప్రసాద విరాళం స్వీక రణ కేంద్రం సందర్శించారు. వీరి వెంట జిల్లా అర్చక సమాఖ్య బృందం తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ స్వాధీనం

విశాలాంధ్ర-లింగసముద్రం: మండల పరిధిలోని వీర రాఘవని కోట గ్రామ సమీపంలో గల మన్నేరు నది నుండి ఎలాంటి అనుమతి లేకుండా తీసుకొని డాక్టర్ను ఎస్ఐ బాజీ బాబు శుక్రవారం స్వాధీనపరుసుకున్నారు ఈ సందర్భంగా డ్రైవర్ని అదుపులోకి తీసుకొని

పోలీస్ స్టేషన్కు తరలించారు అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో అనుమతి లేకుండా ఇసుక మట్టిని తలుస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

ఆర్‌ఎస్‌ఆర్‌లో మెగా రక్తదాన శిబిరం

12, 13

విశాలాంధ్ర-బిట్రగుంట: భోగోలు మండలంకడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోశుక్రవారం కావలిరెడ్ క్రాస్ వారిసౌజన్యంతో ఆర్‌ఎస్‌ఆర్ కళాశాలఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సహాయసహకారాలతో మెగారక్తదానశిబిరం నిర్వహించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో 62 మందివిద్యార్థులురక్తదానంచేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు45 క్యాంపులు నిర్వహించి2300 యూనిట్లురక్తముదానంచేశారన్నారు రక్తదానం ప్రాణదానం కన్నా మిన్న అని, రక్తదానం చేసినట్లయితే ఆపదలోఉన్నవారికిసహాయం చేయటంతోపాటు కొత్తరక్తం ఉత్పత్తి అవుతుందనితద్వారా రెసిస్టెన్స్ కూడాపెరుగుటకు అవకాశంఉంటుందన్నారు. పై కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ సిబ్బంది శేఖర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, పద్మ, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు ఏ కిరణ్ కుమార్, వై కిరణ్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోని బ్రాందీ షాపులను మార్చండి-ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని కోటూరు పాడు రహదారి లో వున్న బ్రాందీ దుకాణాలను వేరే చోటకు మార్చండి అని రాపూరు మండల తహసిల్దార్ ప్ర సాద్ కు వినతిపత్రం సమర్పిం చిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధికా రి ప్రతినిధి గోవింద రంగయ్య. ఈ సందర్భంగా గోవిందా రంగ య్య మాట్లాడుతూ రాపూరు నుండి కోటూరు పాడు గ్రామానికి వెళ్లే దారిలో రాపూరు దళిత వాడ ను ఆనుకొని ఉన్న రెండు బ్రాందీ షాపులను వేరే చోటికి మార్చాలని గతంలో ఎమ్మార్పీ ఎస్ గట్టిగా ప్రయత్నించిన విష యం విదితమే ఈ రెండు బ్రాం దీ షాపులను రెన్యువల్ చేసి ఇంకా సంవత్సరం వరకు అను మతులు ఇవ్వడం జరిగింది ఈ అనుమతులు రద్దు పరచి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కోటూరు పాడు మీదుగా వెళ్లే మహిళలు స్కూల్ కి వెళ్లే ఆడపిల్లలు పక్క నే ఉన్న దళిత వాడలో మహిళ లు మందుబాబుల వలన అనే క ఇబ్బందులకు గురవుతున్నం దున ప్రభుత్వ అధికారులు తక్ష ణమే స్పందించి ఈ బ్రాందీ షా పులను వేరొక చోటికి మార్చి వా రికి ఇచ్చిన అనుమతులురద్దు చేయాలనీ తాహసిల్దార్‌కు వినతిపత్రం అందు జెసామని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతి నిధి గోవింద రంగ య్య మాదిగ తెలియజేసారు. వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ రాపూరు మండల అధ్యక్షులు మ ద్దూరి శ్రీనివాసులు ఎమ్మార్పీ ఎ స్ మహిళ నాయకురాలు నల్ల గళ్ళ రేణుక ఎమ్మార్పీఎస్ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే ప్రసన్నకుమార్

విడవలూరు- విశాలాంధ్ర :పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్షణా కార్యక్రమం ని ప్రభుత్వం అమలు చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం కేంద్రమైన విడవలూరు జడ్పీ హైస్కూల్లో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ప్రతిసచివాలయ పరిధిలో సురక్ష కార్యక్రమంలో ప్రారంభిస్తున్నామని పేదలకు గడపగడపకు వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వంలో అరకొరవసతులతో నిరుపేదలకు సరియైన వైద్యం అందేది కాదని గుర్తు చేశారు ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రులలో రూపురేఖలు మారిపోయాయని తెలిపారు అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష అందించే వైద్య సదుపాయాలు మెడికల్ క్యాంపు లను ఆయన పరిశీలించారు గతంలో ప్రైవేటు ఆసుపత్రులలో పేషెంట్లు చనిపోయిన వారి బంధువులకు డబ్బులు కట్టమని పీడించే వారిని అలా పేదల రక్తం తాగే వారిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ హమీద్ జడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య కోవూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పుల్లా అచ్యుత్ రెడ్డి వైఎస్ఆర్సిపి కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి గౌరవాధ్యక్షులు నవీన్ రెడ్డి మండలంలోని అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలపై ఐక్యంగా పోరాటం

ఏపీఎంఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం కందుకూరు లో ఏపీఎంఎఫ్ జిల్లా నాయకులు స్థానిక విలేకరులతో సమావేశం అయ్యారు. సభ్యత్వ నమోదుపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్ట్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్, ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరలో కందుకూరు నియోజకవర్గం ఏపీ ఎంఎఫ్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు నరసింహారావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎఫ్ జిల్లా నాయకులు శ్రీహరి, వెంకటేశ్వర్లు, అహ్మద్, గంగాధర్ ఏపీ ఎంఎఫ్ కందుకూరు నియోజకవర్గ జర్నలిస్టులు అల్లూరి చంద్రశేఖర్, చంద్రమోహన్, మాల్యాద్రి, హరిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణ గా అంగన్వాడీ స్టాల్

కరేడు ప్రాధమిక వైద్యశాల సిబ్బంది పనితీరు ప్రశంసనీయం

విశాలాంధ్ర - ఉలవపాడు : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని ఉలవపాడు లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న పలువురు అభిప్రాయ పడ్డారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి పోషకాహార విలువలు తెలిపే విధంగా పలు రకాల ఆకుకూరలు మరియు పండ్లను ఉపయోగించి బాలింతలకు గర్భవతులకు మరియు చిన్నపిల్లలకు ఆరోగ్యాన్ని ప్రసాదించే రకరకాల అయినటువంటి వంటలను తయారు చేసి వాటిని తయారు చేసుకునే విధానాన్ని తద్వారా పొందేటువంటి ఆరోగ్య ప్రయోజనాలను వచ్చిన రోగులకు సలహాలు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమానికి ఉలవపాడు కేంద్రంగా ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలకు చెందిన సిబ్బంది సమిష్టిగా పాల్గొని అందరు కలిసికట్టుగా వచ్చిన రోగులకు ఆరోగ్య నియమాల పట్ల కూలం కంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ జ్యోతి మరియు వారి సిబ్బంది సుమారు 400 మంది రోగులను పరిశీలించి వారికి తగిన టెస్టులు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో ఎల్ చెంచమ్మ అధ్యక్షత వహించగా డిఎల్పిఓ డిఎల్డిఓ ప్రత్యేక అతిధులు గా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శిలు విజయమ్మ ,వంశీ,మాలకొండయ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసిన ఎంఎల్ సి మేరిం

విశాలాంధ్ర-రాపూరు:వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యద ర్శి, రాజ్యసభ సభ్యులు విజ య సాయి రెడ్డిని మర్యాద పూ ర్వకంగా శుక్రవారం రాపూరు స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్ సి, ఎంఎల్ సి విప్ మేరిగ మొరళీ దర్ కలిసి పుష్ప గుచ్చు అంద జేసారు.పలు విషయాల పై చర్చించడం జరిగింది.

ప్రతి ఒక్కరి ఆరోగ్యకరం.. జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. శుక్రవారం కందుకూరు పురపాలక సంఘ పరిధిలో కోటారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఆయా శిబిరాలను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 45 రోజుల పాటు జరుగుతుందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లలో వైద్య ఆరోగ్యశాఖలో ఏకంగా 51 వేల పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. కందుకూరు పట్టణంలో ఏరియా హాస్పిటల్ ఒకటే ఉండేది ఇప్పుడు కొత్తగా ఒకటి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించామని, రెండవది ఒక వారంలో ప్రారంభించబోతున్నామన్నారు. గ్రామీణ స్థాయి నుంచే మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆస్పత్రులకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. ప్రజలను ఇంకా చైతన్యం చేసి శిబిరాల్లో చికిత్స తీసుకునేలా చూడాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్ద ఎత్తున ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ తెచ్చారని, ఆయన స్ఫూర్తితోసీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. అనంతరం క్యాంపులకు వచ్చిన వారితో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆప్యాయతతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారితో పాటు ఎమ్మెల్యే గారు కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది వైఎస్ఆర్ సీపీ వివిధ పదవుల్లో ఉన్న ముఖ్య నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుండి శ్రీకన్యకా పరమేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు పట్టణంలో వెలసియున్న శ్రీ క న్యకా పరమేశ్వరి దేవి దేవస్థా నంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు 15వ తేదీ ఆదివారం, ఉదయం 7:30 గం టలకు కలశస్థాపన తో ప్రారం భం,రాత్రి 7:30గంటలకు కన్య కా పరమేశ్వరి దేవి అలంకారం 16 వ తేదీ సోమవారం రాత్రి 7:30 గంటలకు బాలా త్రిపుర సుందరి అలంకారం 17వ తేదీ మంగళవారం రాత్రి 7:30 గంట లకు, అన్నపూర్ణాదేవి అలంకా రం,18 వ తేదీ బుధవారం రా త్రి 7:30 గంటలకు పార్వతీ దేవి అలంకారం,19 వ తేదీ గురువారం రాత్రి 7:30 గంటలకు గాయ త్రీ దేవి అలం కారం,20 వ తేదీ శుక్రవారం రాత్రి 7:30 గంటలకు ధనలక్ష్మి అలంకారం,21వ తేదీ శనివారం రాత్రి 7:30 గంటల కు సరస్వతీ దేవి, 22 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గం టలకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం,సాయంత్రం, రాపూ రు పట్టణంలో కొలువున్న దేవతామూర్తులకు, పట్టు వస్త్రాలు సమర్పణ,రాత్రి 7:30 గంటల కుదుర్గాదేవి అలంకారం,23 వ తేదీ సోమవారం రాత్రి 7:30 గంటలకు మహిషాసుర మర్దిని అలంకారం,24 వ తేదీ మంగళ వారం రాత్రి 7:30 గంటలకువిజ యలక్ష్మి దేవి అలంకారం,25వ తేదీ ఉదయం అమ్మవారి లడ్డు వేలం పాట,9 గంటలకు గ్రామో త్సవం, ప్రతిరోజు ఉదయం ని త్య కొలువు,సహస్ర నామార్చన కుంకుమార్చనసాయంత్రంఏడు గంటలకు, మహిళా మండలి ఆధ్వర్యంలో,లలితా సహ స్రనా మార్చన, భజనలు, విశిష్టపూజ లు, అమ్మ వారి దర్శనం, పల్లకి సేవ, జరుగునని అలయ పాల క వర్గ చెర్మన్ కొల్లు మధుసూద న్ మరియు ఆలయ పాలకవర్గ సభ్యులు తెలియజేసారు. యా వద్మంది భక్తులు దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో పాల్గొ ని అమ్మవారి కృపాకటాక్షలు పొందగలరు.

రెవిన్యూ సమస్యలకు గ్రామసభలలో పరిష్కారం :జెసి కుర్మనాద్

విశాలాంధ్ర-జలదంకి :మండల స్థాయి స్పందన కార్యక్రమంలో గుర్తించిన రెవెన్యూ సమస్యలను గ్రామసభలు ఏర్పాటు చేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీ కూర్మ నాథ్ పేర్కొన్నారు. జలదంకి సచివాలయాల ఆవరణలో శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీ కూర్మనాథ్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి నిర్ణీతకాల వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష కార్యక్రమం ద్వారా భూముల రీసర్వే చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ శీనా నాయక్, జడ్పీ సీఈవో బి చిరంజీవి, డిపిఓ సుస్మిత, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, సిపిఓ ఏఎస్ రాజు, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, జిల్లా రిజస్ట్రార్ బాలాంజనేయులు, ఆర్టీసి ఆర్ ఎం శేషయ్య, డిప్యూటీ కమిషనర్ లేబర్ వెంకటేశ్వర రావు, డిటిసి చందర్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు , ఎస్ ఈ లు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ఎస్సీ, ఎస్టీ బీసీ ,సంక్షేమ అధికారులు పలువురు జిల్లా అధికారులు, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో శ్రీధర్ బాబు, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సతీష్, డిటి భరత్, ఆర్ ఐ శ్రీనివాసులు,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ చేరిన జనసేన నాయకుడు కేతంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, రీజినల్ కోఆర్డినేటర్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి మంత్రికాకాని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో జనసేన నాయకుడు కేతంరెడ్డి వినోద్ రెడ్డి వైసీపీలో చేరారు. నగరంలోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వినోద్ రెడ్డి దాదాపు 1500 మంది అనుచరులు, అభి మానులతో భారీ ర్యాలీగాతరలి వచ్చారు. వినోద్ రెడ్డికి విజయ సాయి రెడ్డి,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు సోదరి శిరీష, హేమంత్, పలువురు జనసేన పార్టీ ముఖ్య నాయకులు వైసీపీలో చేరారు. యువ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు ఈరోజు కళాశాలలో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థులు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యున్నత స్థాయి ప్రమాణాలు గల విద్యాబోధన అందిస్తుందని తెలియజేశారు. తమ కళాశాలలో ఎంతో పరిశోధన మరియు బోధన అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, వారందరూ కూడా అనేక ఆధునిక పద్ధతులను వినియోగించి విద్యార్థులను రాబోయే సమాజ అవసరాల తగ్గట్టుగా తీర్చిదిద్దుతారని తెలియజేశారు. తమ కళాశాలలో చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీ పరీక్షలకు తయారు చేయడం లాంటి అనేక సదుపాయాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్ని ప్రదర్శించారు.

చంద్రబాబుకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పటల్‌కు తరలించాలి -

తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైల్లో దాదాపు 35 రోజుల నుండి ఉంచడం వలన ఆయన తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు వస్తున్న వార్తలను చూసి భయాందోళన కలుగుతుందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , విభజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేకరకాల సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా, నిరాధారమైన ఆరోపణలతో అవమానించడాన్ని మోషే తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని , చంద్రబాబుకు మెరుగైన వైద్యంకోసం కార్పొరేట్ హాస్పిటల్ కు తరలించే విధంగా జైలుశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మోషే డిమాండ్ చేశారు. 73 సంవత్సరాలు ఉన్న వ్యక్తిని (చంద్ర బాబు నాయుడు ను) మానసికంగా , శారీరకంగా ఇబ్బందులకు గురిచేసే కుట్రలో భాగమే చంద్రబాబునాయుడుపై కేసులు పెట్టారే తప్ప సిఐడి పోలీసు అధికారులు ఎటువంటి అవినీతి ఆధారాలు చూపించలేరని వారికి అవమానం తప్పదని మోషే ఘాటు వ్యాఖ్యలుచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరగలేదని సీమెన్స్ కంపెనీ , డిజైన్ టెక్ కంపెనీలు చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆవిషయాలు పక్కనపెట్టి చంద్రబాబును జైలులో పెట్టాలనే ఏకైకలక్ష్యంతో పనిచేస్తున్నారని మోషే ఆరోపించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర - బుచ్చి రెడ్డి పాలెం:జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇసుక పాలెం పంచాయతీ పరిధిలో గల పోలి నాయుడు చెరువులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో పెంచల శ్యామ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశం ప్రతి పేద వాడికి నాణ్యమైన వైద్యం అందించాలని ఉద్దేశంతో జగనన్న రూపొందించిన అద్భుతమైన కార్యక్రమం కాబట్టి ప్రజలందరూ తమ ఆరోగ్య సమస్యలు సంబంధిత వైద్యులకు తెలియజేసి తగిన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కావేరి డాక్టర్లు వినయ్ కుమార్ ప్రత్యక్ష అహ్మద్ బాబు స్వరూప రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న అంగన్వాడి స్టాల్స్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం మండల పరిధిలో ని ఇసుక పాలెం పోలినాయుడు చెరువు సచివాలయ పరిధిలో నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యులు రోగులను పరిశీలించి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార యొక్క విలువలు తెలిపే అంగన్వాడి స్టాల్స్ అక్కడికి వచ్చిన అధికారు లను ప్రజా ప్రతినిధులను గ్రామస్తులను ఆకర్షించాయి రేబాల సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ శకుంతల పర్యవేక్షణలో అంగన్వాడి స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సాధారణంగా ప్రతి పల్లెటూర్లలో దొరికేటువంటి మునగాకుతో తయారు చేసిన సుమారు 30 రకాల వంటకాలను తయారుచేసికొచ్చి పోషకాహార విలువలు కలిగిన మునగ ఆకు వల్ల కలిగే ప్రయోజనాలు అదేవిధంగా ఆకుకూరలు పండ్లు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేసి గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన పలు రకాల జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెంచల శ్యామ్ ఎం ఈ ఓ పి వెంకటరత్నం వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కావేరి మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలోని ఇన్స్పైర్ మనక్‌లో బిట్రగుంటవిద్యార్థిని

విశాలాంధ్ర-బిట్రగుంట:న్యూఢిల్లీలోనిఇందిరాగాంధీస్టేడియంలోమూడురోజులుపాటు జరిగిన పదవ జాతీయ ఇన్స్పైర్ మనక్ అవార్డుపోటీలలోబోగోలు మండలంబిట్రగుంటజిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థిని ఎన్నాబత్తినభావనతనప్రతిభను చాటింది. రైతుకుటుంబంలో పుట్టిన భావనరైతుగా తన తండ్రిఎదుర్కొనే సమస్యలను అధిగమించేందుకు ఫార్మర్ ఫ్రెండ్లీ స్టిక్ తయారుచేసి జాతీయ స్థాయిలో బిట్రగుంట ఖ్యాతినిచాటిందితాను చదువుతున్న పాఠశాల,నివసిస్తున్న గ్రామంపేరును ఢిల్లీస్థాయిలోచాటి చెప్పడంతో సర్పంచ్ గందూరి మంజుల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ శిక్షణాటీచర్ విజయలక్ష్మి మండల వైకాపానాయకులు పాఠశాలసిబ్బందివిద్యార్థులు బాలికనుప్రశంసించారు.

ఆపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర- అనుమ సముద్రంపేట: ఏఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ఏఎస్ పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు విద్యార్థుల కమిటీ నిర్వాహకులు సంధాని భాషా తెలిపారు.2004 - 2005వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి అక్టోబర్ 15వ తేదీ (ఆది వారం) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు.

శ్రీ అంకమ్మ తల్లి నవరాత్రులకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రంలో వేంచేసి ఉన్నటువంటి భక్తుల పాలిటి కొంగు బంగారం కోరిన కోరికలు వెంటనే తీర్చే మహిమాన్వితమైన మహిమ కలిగిన మాతృమూర్తి శ్రీ అంకమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు జరిపేందుకు ఆలయ నిర్వాహకులు రంగ రంగ వైభవంగా తీర్చిదిద్దారు కళ్ళు మెరుముట్లు కొలిపే విద్యుత్ దీపాలంకరణతో శాస్త్రోక్తంగా తొమ్మిది రోజులపాటు తొమ్మిది అవతారాలతో అమ్మ భక్తులకు దర్శనం ఎవ్వనున్నది ఈ సందర్భంగా ఒక్కొక్క అవతారానికి ఒక్కొక్క ఉభయదారులుగా ఉన్న కైకాల సామాజిక వర్గానికి చెందిన శ్రీ అంకమ్మ తల్లి పొంగత్యులు ఎంతో అద్భుతంగా ఘనంగా ఉత్సవాల నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తల్లి నవరాత్రి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించేందుకు అంత సిద్ధం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నవరాత్రుల తొమ్మిది రోజులు పాటు తల్లికి హెూమాలు ప్రత్యేక పూజలు ప్రత్యేక పూల అలంకరణలతో అద్భుతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ గుడ్డు దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ గుడ్డు దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ గుడ్డులో పోషక విలువలు మెండుగా ఉంటాయని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు గుడ్డును తిని ఆరోగ్యంగా ఉండాలని ఈ గుడ్డు దినోత్సవం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి 300 మందికి గుడ్లను పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ సిబ్బంది, మిత్ర బృందం పాల్గొన్నారు.

ఐక్యరాజ్యసమితి సమావేశాలకు తిమ్మారెడ్డి పల్లె కోదండపాణి

విశాలాంధ్ర-వరికుంటపాడు :ఐక్యరాజ్యసమితి సమావేశాలలో పాల్గొనేం దుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సూర్తినేని కోదండపాణి. ఈనెల 16 -20 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అబుదాబిలో జరుగు సమావేశా నికి ఎంపికైన కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ సుర్తినేని కోదండపాణి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ ఇన్వెస్ట్మెంట్ ఫోరం అనేది పెట్టుబడి మరియు అభివృద్ధికి అత్యంత ప్రసిద్ధ ప్రపంచ వేదికని, ఫోరం ప్రపంచ పెట్టుబడి అభివృద్ధి సవాళ్లకు వ్యూహాలు మరియు పరిష్కారాలను రూపొందిస్తుందని ఆయన అన్నారు. కోదండపాణి ఐక్యరాజ్యసమితికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.